కథాసౌరభం

మారని జీవితం

విస్తట్లో అన్నంపెట్టింది కోడలు. తాను తినాలని ఇంతవరకూ అనుకోలేదు ఆ అన్నం వైపు దృష్టి మరలగానే తన్ను తాను మరచి పోయింది. ఎన్నాళ్లయింది తను అలాంటి అన్నంతినీ! తనకేమైనా కలగంటున్నదా? విట్టమధ్యాహ్నంఎండా, నటనడి యింట్లో, కన్నకొడుకు పెత్తనగారుడుగా ఉన్నకోడలే తనకే 'గృహాధికారిణి' అని సగర్వంగా, చూపుల్లోనే అతి భయాన కత్వాన్ని ప్రకోపింపజేసే కోడలు కళ్లు తన మీద ఉయుముతూ చూస్తున్న సమయాన, పసిందబరాని ఆకేదన అశ్రువుల రూపంలో బయటపడుతున్నాయ్ తనకళ్ళనుంచి. ఎంత ఓర్పు చిక్కబట్టినా బాటంతటనే బయటికి ప్రవాహంలా త్రోసుకొచ్చి తొటుకులు తొటుకులుగా పడుతున్నాయ్ విస్తట్లో 'ఆ ఆడేమి'టని ప్రశ్నించేటట్టు, మౌనమాం తా ఎగిరబడి, ఎక్కడలేని పశుత్వాన్ని 'నరుకుతా'నని శబ్దాన్ని ప్రకటింపజేసే కోడలి అధికారపు చూపులు తన ఒంటి నంతా 'గడగడ' మని వణికిస్తూన్నాయ్ తన శరీరంలో బానిసత్వం మూడు ఇరవైలు నిండిన తుదుపటికి!

* * *

'తామంత తిని, ఒకరికిపెట్టే' వారనిపిం చుకొని, పలువురిలో 'మంచి' వారనిపించు కొన్న కుటుంబంలో పుట్టింది తను తి తల్లికీ తండ్రికీ తను రెండోకూతురు ఇద్దరు అక్కచెల్లెళ్ల మధ్యనున్నది ప్రతికింది తను తండ్రికి అక్కమీద, తల్లికి చెల్లెలిమీద గారాబం ఎక్కువ. తన్ను ఆదరించింది ఒక్కతే—తనభర్త. చిన్నప్పట్నుంచీ ఒడి దొడుకులమధ్య, ఆకుకు అందక, పోకకు పొందక, అడుతెరలో పోకగా అతీనికృష్టం గా తనితం గడిచింది తను అయినాఅందులో కొంత ఆనందం అనుభవించింది, తనకో అండ—పెద్దదిక్కున్నారుగా—అన్న సంతృప్తి తను పొందింది. కష్టంలో సుఖం, నరకంలో స్వర్గం, దుఃఖంలో ఆనందం—ఇలాంటివే తను తని చూచింది చిన్నప్పట్నుంచి అం దులో ఓ విశ్వాసంధానుభూతిపొంద గల్గింది

తనతండ్రి రామయ్య ఓ వకీలు దగ్గరుమా స్తా కొన్నాళ్లుచేసి పొట్టజరక్కపోవడంతో ఓ చిన్నపల్లెకు కరణీకం సంపాదించాడు. ఆ కరణీకంలో కొంతడబ్బుకూడ సంపాదిం చాడు. ఇల్లు, భూమి పుత్రా అప్పుడే సంపా దించాడు. విసుగూ విరామం లేకుండా పని చేస్తూంటేవాడు. పల్లెవాళ్లకంతా రామయ్య అంటే ఓ విధమైన గౌరవప్రపత్తులు ఏర్పడి కాయి. పిల్లిమీద ఎలుక, ఎలుకమీద పిల్లి చేయటం, తను తప్పించుకోవడం—ఈ విధా నాలు తనతండ్రికి గిట్టవు అందువల్ల నే వకీలు గుమాస్తా గిరికి కొద్దిదినాలకే స్వస్తిచెప్పాల్సి వచ్చింది.

తన అక్క రాజ్యానికి పెళ్లి ఈడొ చ్చింది. అప్పట్నుంచి తన తండ్రి మారిపో యాడు. ముసుగుకి పెళ్లి చేసేటప్పటికి విశారి దై చేతికి చిప్పతీసుకోవాల్సివచ్చి పట్టింది తన కాన్నకు అయినా ఏంచేస్తాడు? తను పెళ్లి చేసుకోనని కూటం పట్టితే బాలుకు చీపాట్లు పెట్టాడు తన్ను. ఆడతలిదానికి ఎంత స్వేచ్ఛ ఉంటుందో అప్పుడు తెలు సుకుంటుంది తను లోకం అనే యంత్రంలో తనకు తుర ఆ 'యంత్రం' ఎలాతిరిగితే తను అలా ప్రవర్తించాల్సిందే తను కాదని ఎదిరిస్తే ఏం ప్రయోజనం? ఆ 'యంత్ర' బలాన్ని తన్నెలా ఎదురిస్తుందో తనకే అగమ్యగోచర మయింది తనకు అప్పట్లో

తన చెల్లెలు మాత్రం చాల ఇష్టంగానే పెళ్లి చేసుకుంది బహుశా తెలుసుకునేమో కాలవాహిణి తను ఎదురీదలేదని! తను ఎవ్వ రికీ పరిపడలేదు తనంతే తల్లికీ, తండ్రికీ, అక్కకు లోకానికికూడ — ప్రతిఒక్కరికీ కంటగింపే ఎందుకంటే, తను అడుగూ, చెడుగూ లేకుండా యథార్థాన్ని చెప్పుతూం టుంది అందరికీ భిన్నంగా తన పెళ్లి సమయా నికి తన అక్క కాపరానికి వెళ్లి మూడేళ్ల యింది తన పెళ్లి చాలా అడంబరంగా జర పాలని తన బాన్న అభీష్టం అయితే, సుత రామూ తనకు ఇష్టంలేదు, ఆడంబరంగా జరపడానికి అయినా బాన్న వినలా పెళ్లి మాత్రం జరిగింది

కాపరానికి వెళ్లిన మూడేఏటికే అక్క స్వర్గస్థురాలయింది సంవత్సరం తిరక్క ముందే బావ చెల్లెల్ని పెళ్లి చేసుకున్నాడు చెల్లెలు చేసుకున్న పెళ్లి తన కేమీ నచ్చ లేదు అప్పటికే తన తండ్రి చేతులు పైకెత్తా ల్సిన పరిస్థితి ఏర్పడింది చెల్లెలు పెండ్లికి డబ్బు లేకపోయింది చేతగాదని తండ్రి కాళ్లు పారజాపితే తనే పొదుపుగ్గడిగి డబ్బు తెచ్చి పెళ్లి చేసింది. చెల్లెలికి బావ ఆ డబ్బులో సగం ఇచ్చాడు పైవాటికోసం కొంతడబ్బు అప్పు చేయక తప్పించికాదు తన బాన్నకు ఆ అప్పు ఇరిగి పెరిగి పెద్ద మొత్తమై కూర్చుంది ఆఖరుకు చనిపోయేవరకూ పీడిం చింది ఆ అప్పు ఇప్పటికీ ఆ గ్రామానికి వెడితే కోమటి రామసుబ్బయ్య తన్ను ఆ బాపతు లెక్కా ఇమ్మని అడుగుతూంటాడు.

భర్త ఓ బ్యాంకులో సుమారైన ఉద్యోగం దొరక్క మూడేళ్లు అవస్థపడ్డాడు. ఇంట ఆ తతోధి - ప్రక్కన భర్తకు ఉద్యోగం లేదని విచారం ఆ మూడేళ్లు 'దినమండం మూడేళ్లాయుస్సు'గా గడిచింది ఉద్యోగం బ్యాంకులో దొరికిన కొద్దిరోజులకే మామ పర లోకగతుడయాడు తనపట్ల ఆదరణగా చూస్తూంటేవాడు. పోయేటప్పుడు తలదగ్గిర కూర్చున్న తనవంక జాలిగా 'జాగ్రత్త' అన్నట్టు తన్ను హెచ్చరించాడు - చూపుల ద్వారా అప్పుడు తను పొందిన ఆ వేదన అశ్రువుల రూపంలో మామ 'శవం' మీద రాలాయి

* * *

"ఎప్పుడూ మొగుడిలో ఉంటే పరా ఇంట్లో పనీపాట ఎవరు చేస్తారు?" అని గద్దించింది అత్తగారు.

"ఇప్పుడే ఆఫీసు నుంచీ అలసివస్తే, కొంచెం ఉపచారం చెయ్యడానికి కూర్చున్నా నత్తా" అంది తను,

"ఉపచారం! ఏమిటి నీ మొహం, నీవూనూ అలసి మొగుడు వచ్చాడట ఈ వంగబాచి 'ఉపచారం' చేయడానికి పూను కుందట. మాకాలం మేం ఏమాత్రమైనా ఎదురుచెప్పేవాళ్ళ మేంటా? అదేమి కాలమో గాని మాటకుమాట ఎదురుచెప్పటం - అబ్బ! నే నెప్పుడూ ఎరుగను - అది వాళ్లకే చెల్లు" అంటూ ఉపన్యాసం మొదలెట్టిందిఅత్తగారు

అంతటితో ఆగింది తన ఉన్నదీ ఉన్నట్టు చెప్పడంకూడ ఒక తప్పే ఈ లోకంలో అప్పటికి ఆగిపోయిందా గొడవ ఒకవాడు తను పెళుసు చిలుకుతూంది భర్త న్నానంచేస్తూ - తడి కుడుచుకోడానికి 'తువ్వాలు మరిపోయాడు గాబోలు - తన్ను పిలి చాడు తువ్వాలు తెమ్మని ఆజ్ఞిగాడు. తను తెచ్చియిచ్చింది తిరిగి వంటయింట్లో పెరుగు చిలకడానికి వెళ్లింది తను ఇంతేనుంది! పిల్లి పెరుగంతా కింపబోసి తాగుతూంది గుండెలు దడదడ కొట్టుకోసాగాయి తను రాగానే పిల్లి మాయమయింది. ఇంతలో 'మడుగు మడుగు' అంటూన్న అత్తగారి గొంతు వినిపించింది

"అడ్డంతీయ్ ఎమిటట్లా నిలుచున్నావ్ వాకిట్లో"-అత్తగారి గద్దింపుమాటలు గింపుకు న్నాయ్ చెవుల్లో అడ్డంతీస్తే కథంతా తెలుస్తుంది తీయకపోతే అత్తగారి గద్దింపు మాటలు ఎక్కువౌతాయి. వెనుక మయ్యి, ముందు గొయ్యి - ఇట్లాగుంది తన అవస్థ ఏమీ తోచక వాకిటికి అడ్డంతీసింది

"ఏమిటది పెరుగంతా నీళ్లం పోయే కాలం వచ్చిందే నీ కాలం పాడుగానూ ఏం మిడిసిపోతున్నావే రాను రాను ఏండ్లు వొస్తే సరా మనిషికి నీ ఇల్లు బంగారంగానూ ఏం చేటూచ్చిందే నీకు మజ్జిగంతా పార బొయ్యడానికి! అంత మతి మరుపుతో ఉంటే కాపురంపెట్లా అడ్డిపెడ్తావే?" అంటూ మొదలుపెట్టింది గోల.

"లేదత్తా వారు స్నానం చేస్తుంటే తడి తుడుచుకోటానికి తువ్వాలు ఇవ్వడానికి పోయినప్పుడు పిల్లి వచ్చి అంతా ఒలక పోసింది." అని సమాధానం ఇచ్చింది తను

"ఆ మాత్రం జ్ఞానం ఉండక్కర్లా మజ్జిగ పైన తీసిపెట్టి పోదామని ఏండ్లుమొస్తే పరా బుద్ధి రాలేద్దూ దానికితోడు ఎదురుపల్కే బుద్ధేదీ ఇచ్చాడు ఆ దేవుడు నీకు సుఖం చేస్తావు? చేతాపుగదా ఇంట్లోవాళ్ళపట సంతోషంగా మజ్జిగనీళ్ళయినా లేకుండా నీ బాళిపంగానూ—మా కొంప కూల్చడానికే వచ్చావు"—అంటూ తిట్టడం మొదలు పెట్టింది అత్తగారు

ఆ రోజంతా తిట్లు తిస్తూ, తన వంగాన్ని కసిసూనే గడిపింది అత్తగారు దానికి తగ్గ ప్రతీకారం తీసుకోనేవరకూ ఆమెకు నిద్ర పటలా. తనభర్త ఉద్యోగంలో చేరిన కొద్ది రోజులకు తను పుట్టింటికి వెళ్ళాలని బుద్ధి పుట్టింది తనకు - తన అత్తగారేమో పోనియ మని తెలుసు తనకు అప్పటికే తనకి పెళ తప్పింది

ఇంతలో తండ్రి స్వర్గస్థుడయాడని పుట్టిం టనుంచి కబురు వచ్చింది పుట్టింటికి వెళ్ళక తప్పించికాదు తను పుట్టింటిలో రెణ్ణెల్లుండి తిరిగి అత్తగారింటికి వచ్చింది పేరిట్లు-సకల హైరానూ పడుతున్నది. అయినా తన దిన కృత్యాలు తను చేసుకుంటూనే ఉంది" మా రాణికి ఎక్కడలేని విశ్రాంతి కావా లమ్మా. 'అలసట' అంటూ ఏ పని సరిగా చేయనిమ్మా ఆయాసమంటే మాకు తెలిసేది కాదు మేం కష్టపడేటప్పుడు. ఈ కాలంవాళ్ళు- అబ్బ! ఎప్పుడూ 'ఏ గుడు, మొగు'డని పడి ఛస్తూంటారు మొగుళ్ళపైన ఆని జాళ్ళకే పాటి"—అంటూ పారిగింటావిడ చేదిరో వస్తే కూర్చోబెట్టి, తనమీద ఉంటే కసంతా తీర్చుకుంటున్నట్టూ పోడె చెప్పడం మొదలెట్ట వాగింది తన అత్తగారు ఇదేమీ జడిపిందలా తన్ను తన్ను భయపెట్టింది ఒకటే తనం తప్ప చేసినట్టు! తనంటే అంత ద్వేషం ఎందుకు అత్తగారికి? తనెప్పుడూ అగౌర వంగా అత్తగారిపట్ల ప్రవర్తించలేదే!

* * *

తను పిల్లాణ్ణి కనటం ఓ ఎత్తూ, అత్తగారి పోట్లు తినడం ఓ ఎత్తుగా పరిణమించింది తనకు ఆఖరుకు తను జీవించిఉండడమే ఒక పెద్ద బరువు తనమీద మోసుకొని ఉన్నట్టుగా ఉంది తన అత్తగారికి లోకంలో విపరీత మైన మనుషులుంటారు. కొందరు ఇతర్లను ఏడిపించిడంద్వారా సంతోషిస్తారు అందులో—ఆ ఏడిపించడంలో తప్ప—మరె క్కడా అంతటి సంతోషాన్ని వాళ్లు పొంద లేరు మరికొందరు ఇతర్లను సంతోష పెట్టడంద్వారా సంతోషాన్ని అనుభవిస్తారు తన అత్తగారు ఇందులో మొదటిరకానికి చెందినమనిషి. తను రెండోరకానికి చెందినది. ఇద్దరికీ పొత్తు కుదరడం అసంభవం అయినా కుదుర్చుకోవాలి

* * *

తను పిల్లాణ్ణి ఎత్తుకొని పూలు కుడ్తూంది ఇంట్లో ఎవ్వరూ లేరు అత్తగారు 'బజారుకు భర్త ఆఫీసుకు వెళ్ళారు పిల్లేడో కేంద్రం చేస్తూందకొంది మొదట్లో, కాని రాను రాను ఎక్కువైందికేంద్రం లోనికి వెళ్ళి చూచిందితను పాత్రలన్నీ చిందరవందరగా పడిఉన్నాయి. ఏదో చెప్పరాని భయం కలిగింది తనకు నం డెలు దడదడ కొట్టుకోసాగాయి. పాత్రలన్నీ సర్దడానికి కూర్చుంది. బయటఇంట్లో పాలా యిని ఉయ్యాల్లో పండబెట్టింది తను ఇం తిలో బయట బడో నడిచిన శబ్దం వినపడింది. బయటి ఇంట్లోకి 'ఎవరా' అంటూ వచ్చింది తను పక్కింటి కాంతమ్మ "ఒక శెంచాడు కాఫీపొడి ఉంటే ఇవ్వండి. రెండా మరిచి వచ్చాను మీ ఇంట్లో కాంతోనే ఇవ్వడి మావారు లేగాలే ఇస్తాడు" అని కనిమింట్లో అడుగు పెడుతూ అడిగింది తను కాఫీపొడి ఇస్తున్నప్పుడు బయటఇంట్లో పిడో చప్పుడు వినిపించింది తనకు. కాఫీపొడి ఇస్తున్నప్పుడు మరునటి పొయంకాలం తను జడ అల్లు కుంటూంది జడలో పెట్టుకునే బిళ్ళ జ్ఞాపకం వచ్చింది తనకు గూట్లో పెటిపెట్టు గుప్పున జ్ఞాపకం వచ్చింది తనకు గూట్లో పెటిపెట్టి కాని అది అక్కడ కనుపించలేదు. అల్మా రాలో వెతికింది ట్రంకుపెట్టెలో వెతికింది ఎక్కడ వెతికినా దొరకలేదు అది తనకు అం తటితో ఊరుకుంటే సరిపోయేదేమో తీ పాడాలిడి అత్తగారిదారా ప్రాంతింది వచ్చి "ఏమిటే అట్లా వెతుకుతున్నావ్ ఏంపో యింది? దేనికోసం?" అంటూ అడగనారం భించింది తను ఉన్న విషయం చెప్పక తప్పించికాదు. జరిగిన విషయం చెప్పకపోతే తను అంతటితో ఇంటి పైకప్పు ఎగిరిపోయే ట్టు అరవడం ప్రారంభించింది అత్తగారు

'ఓసి పాపిష్టి' నీకూలాన్నే మూడంగం అప్రతిష్టల పాలైపోతూంటే మూర్ఖంగా నీ బాళిపం చేయడానికి వచ్చావు ఈ మాదిరి ఇం కెన్ని పోగొట్టావో నీవూ నీకొడుకూనూ? మూడాడి గురభృష్టంగొడ్డీ వాపురించావు నీవు మూడాడి. బాణ్ణి వల్లో వేసుకున్నావు ఇం కా నీ ఇనుపొంచ్చినట్లు కప్పు అడుకున్నా వు అదంతా పొగరు "అంటూగోళ మొదలు పెట్టింది అత్తగారు. అప్పుడు తెలిసింది తన భర్త అత్తగారికి దత్తపుత్రుడని తనకు ఆగోల ఆఖరుకు 'నువ్వు ఇంటినుంచి వెళ్లిపో అనే వరకూ వచ్చింది అప్పుడు ఇంట్లో తనభర్త లేడు కళ్ల వెంట నీళ్లు జలజలా కారుతు న్నాయి. తన సుఖాల్ని ఈ విధంగా విస న్నగరలో తలదూర్చాలని తనెప్పుడు దేవుణ్ణి కోరలేదే! తను ఆలోచించి, నిర్ణయించుకొన్న గాలి మేడలన్నీ తను అత్తగారింట్లో అడుగుపెట్టి కపుతే కూలిపోయాయి ఆ రిథిలాన్నే ఆ చూర్ణవిపాసదే పట్టుకొని అత్తగారు పేర్ప స్తూంది తనలో ఆలోచిత మాత్రం చెదర లేదు తనేం చేస్తుంది

ఆరాత్రి భర్తతో తనుపుట్టింటికి వెళ్ళా లని చెప్పిందితను దానికి కారణం తను చెప్పకముందే తనభర్త గ్రహించాడని తను తెలుసుకొని ఊరికే ఉండిపోయింది. తన అత్తగారు, ఆఫీసునుంచి రాగానే యాదవా చెప్పజేసింది. తన భర్తతో. మరునాడు తను పోరూ పోరూ 'పోతున్నానత్తా' అన్నది మాత్రమే అత్తగారితో అనగల్గింది తను, అదు తన్నేమీ ఆశీర్వదించలేదు.

జీవితంలో కొన్నికొన్నిమాటలు కంఠ టనలు మానవుణ్ణి ఎంత పరకైనా - ఎంతటి నిమ్న స్వరూపానికైనా తీసుకెళ్లు తాయి వాటిప్రభావం చెప్పరానిది - అది వ్యక్తులపైన చేసేపని ఇంతింతకాదు వాటి కోసం ఎవరూ కాదాడక్కర్లేదు 'సకు యాలు' వాటిని తెచ్చిపెడతాయి. తను పోరూపోరూ, 'వెళ్లిపోతున్నానత్తా' అన్నది ఇలాంటిదే. ఆఖరుకు తన అత్తగారి జీవితాం తం వరకూ అదూట ఎంతపనిచేసిందో తను చెప్పలేదు

పుట్టింటిలో విషాదసంఘటనలు జరిగాయి కష్టాలు - దారిద్ర్యం ఇవి మనుషుల్ని ఎంత వరకూ మలిచేస్తాయంటే! మనిషికి తను చాలా అలి బుద్ధిపుట్టుంది. అన్నీ ఒక్కమాటే పంథ గట్టాయి అసంతృప్తిని మనుషుల్ని పిల్చి పిప్పిచేస్తుంది వీటితో మనిషికి ఉన్నకొం చెడు ఆశపూడపోతుంది పూర్తిగాతినకు సంతృప్తిని పరిస్థితి అది. అయితే తనమా త్రం ప్రాణాలు పోగొట్టుకోవాలని ఎప్పుడూ అనుకోలేదు ప్రపంచంలో మనుషుల్ని ఏ నేవి ఎన్నివిధాలుగా పీడించుకు తింటాయో తను తనకళ్లారా చూచి అనుభవించాలని తను నిశ్చయించుకొంది అదే తన అదృష్టమైంది జాగ్రత్తగా తను చిన్నరికంటూ కష్టాల్ని అనుభ వించాల్సి వచ్చింది

ఉన్నమాడు నెలల్లో తల్లి స్వర్గస్థురాలయింది ఇంట పుట్టిన తనకు 'నా' అనే వారు లేరు చెల్లెలు భర్తతో హాయిగా కాపు రం చేస్తూంది చెల్లెలుతోనూ పుట్టింట రెణ్ణెల్లుంది తను, అప్పుడే చెల్లెలు తన పరిస్థితి గ్రహించి తన్ను తన ఊరికి రమ్మనిప్రతిమా లింది తనకేమీ తప్పలా, చెల్లెలుమాట తీసి పేయలేక రెండునెల్లుండి చెల్లెలింట్లో తను అప్పటికే తనకు చిరాకుపుట్టింది తనమీద తనకు అసహ్యాంపుట్టింది ఒకరింట్లో ఉండడ మంటే నీచమైన పని మరొకటి లేదనుకుంది తను, పోరూపోరూ తల్లి చెప్పింది మాట అదే అదే తనకు అమర సందేశం అయింది. అప్పుడు ఎక్కడో ఏమూలో 'కాపుండిన అత్తగారు జ్ఞాపకానికివచ్చింది ఏదో చెప్పలాని భయం వేసింది తనకు

అత్త పకుత్వం అకళింపుచిన కొద్దీ తనకు తన పరరూపకాశికి ఆకెలుబుతూ మలు మలు. చేష్టలు తనకు కష్టాలు కలిగించేవి. అమ్మాయిని వళ్ళిచేసుకొని ఓ ఇంటివాడు ఒక్కడే కావడం- ఇంతకంటే తనకు కావల్సింది ఏ ముంది తనకు ఈ ప్రపంచంలో? అంత కంటే మరి సంతోషించాల్సిన విషయం మరొకటి ఉందా తనకు? పెళ్ళిపేరంటాలు ముచ్చటగా మూడురోజుల్లో అయిపోయాయి

* * *

సంసార సాగరంలో ఓ తుఫాను లేచింది అది భయంకర స్వరూపం కాల్చింది దాని దెబ్బకు వాగరంఅంతా అల్లకల్లోలమయింది. జీవితనావ మునిగిపోసాగింది అందులో ఓ భాగం మునగనే మునిగింది తనభర్త బ్యాం కులో డబ్బు వాడుకున్నాడు. ఆ డబ్బును ఎట్లా సవరించాలో- ఆ విధానంలో కొంత తికమక పడ్డాడు తత్ఫలితంగా పెద్దదెబ్బ తినాల్సివచ్చింది తనభర్త ఆ డెబ్బుకు మరి తిరుగులేక పోయింది ఆ రాత్రి విషణ్ణ ముఖంతో ఇంటికివచ్చాడు. అన్నం ముట్ట నైనా ముట్టలేదు ఎదో ఆలోచిస్తూ కూ ర్చుండిపోయాడు. బయటికివెళ్ళాడు తిరిగి వస్తానని తనకూడ చెప్పలేదు అక్కడపోవడం తిరిగి రాలేదు అప్పటికి పండ్రెండు దయుంటుంది గుండెలు దడదడ కొట్టుకోసాగాయి తనకు విధి గోళికివెళింది తను అంతరాత్రిలో మొదటి కోపం విధంతా వచికింది ఎక్కడా కన్పిం చలేదు

కొడుకునుపంపింది పెరుక్కు రావడానికి ఆ రాత్రంతా ఊగు గాలించింది స్టేషన్లో కనుపడ్డాడని మరుసటాడు పొరుగింటాయన చెప్పాడు తనకు కొడుకు తనభర్త మద్రా సుకు వెళ్ళాడని మరోకబురు తెచ్చాడు కొడుకును మద్రాసుకు పంపింది మూడు రోజులకు ఏడ్చుకుంటూ చావుకబురు తెచ్చా డు కొడుకు తనభర్త పకుద్రంలో పడ్డాడనీ జాలరులు అతణ్ణి ఆస్పత్రిలో చేర్చారనీ, చేరిన మరుసటాడే ఆయన తాలోకం వదిలా రని చెప్పాడు కొడుకు భర్త చివరి దర్శన భాగ్యంకూడ తనకు అబ్బలేదు మనోవ్యాధికి మందు వాడే అదే ఆ 'రోగాన్ని' పదిర్చేది

ఈ లోకంలో తనభర్తకు సంక్రమించినది అదే. అయితే ఒక్కసారా దూ తనుచేసిన తప్పిదం తనతో చెప్పనేలేదు తనభర్త

తనకు వైధవ్యం తనకు మన్న ఆశాలత ఒక్కటే- అది తనకొడుకు బ్రతికిసుఖంగా ఉండడం. పట్టినడి పకుద్రం లో మునిగి దమ్మన్న దానికి గడ్డిపోచకాన్నా పోలే, అదేతన్ను రక్షిస్తుందని ఆశిస్తాడు.

రోజులు ఎప్పుడూ ఒకేరీతిగా వుండవు ధనాభావంవల్ల తనకొడుకు కాలేజీ చదువు మానుకోవాల్సి వచ్చింది ఉద్యోగం లేక మాణెల్లు ఊరికే ఉండిపోయాడు ఇంట్లో నాలుగో నెల ఎక్కడో ఆఫీసులో పని దొరి కింది తనకొడుకు. ప్రపంచయుద్ధం ఆరం భపుగోజులు. రోజురోజుకూ ధరలు ఎక్కువై పోతున్నాయ్ నిత్యజీవితం కష్టతరమైంది తమను మూలాంగా 'భేదీల జీవితం గడవాలి నేన గతిపట్టింది జీవంలో పేదప్రజలందరికి కొడుకు ఎక్కడ మిలిటరీలో చేరిపోతాడో వని భయపడేసింది తనకు భర్తచూపులకు దూరంయాడు ఉన్నిడగ్గా ఇక కొడుకు

ఆ యేడాది ఊళ్ళో కలరా వ్యాపించింది. కొడుకు కలరాతగిలి ఈలోకాన్ని వదిలింది. కొడుకు విచారంతో పగం అయిపోయ్యాడు. తన జీవితంలో సుఖాలకంటే కష్టాలే ఎక్కు వౌతూ వచ్చాయి కాలమే ఎదురైంది తనకు లోకం విరోధి అయ్యింది ఇన్నికష్టాలూ తన కేనా? నిజానికి అందరూ తనమాదిరే కనపడు తూన్నారా?—ఆ వేదనంతో కళ్లు నీళ్లు నింపు కున్నాయి పరిపరివిధాల ఆలోచిస్తూంది తన మనసు

తన్ను అనకున్నట్లే కొడుకు మిలిటరీలో చేరాడు బ్యాంకువాళ్లు ఇంట్లో సామాన్లన్నీ వేలంవేసి డబ్బు పట్టుకు వెళ్లారు ఇల్లు సుల్లయింది ఇల్లు మార్చాల్సొచ్చింది తన సంసారం ఇలా అట్టివిడిన మునిగిన దాన అవు తుందని తను ఎప్పుడూ అనుకోలేదు. ఇప్పుడు తను ఒకాకి ఉన్న మొండిజీవి, తను ఒక్కతే మూడు పెలకు గాని కొడుకు జాబు వ్రాయలేదు తనకు మూడో పెలకు ఒకటేళ్ళ లేఖతోపాటు కొంతడబ్బు వచ్చాయి తనకు కొడుకు దగ్గర్నుంచి. ఆ పంపిన డబ్బు నెల రోజులకే అయిపోయింది తనకు చెల్లెలు జ్ఞాపకం వచ్చింది తనకు అక్కడికి వెళ్లదా మనుకుంది చా, ఒకరిదగ్గర ఉండకూడదను కుంది అయినా ఉండబట్టలేక రెణ్ణెల్లు చెల్లెలిదగ్గర ఉండివచ్చింది

రెణ్ణెల్ల కోసారి ఇంత రూపాయలు తన కొడుకు పంపుకూంటేవాడు ఈ విధంగా మూడేళ్లు కొట్టుకుపోయాయి కాలప్రవా హంలో ఒకరోజు తంతే రెణ్ణాళ్లు పస్తుండ ఓం మూడోరోజు వారింటికి, వీరింటికి వెళ్లి బియ్యం అడిగి తెచ్చుకొని, వంకుకోడం- ఈ రీతిగా గడిపింది తను అ మూడేళ్లు మూడు యుగాలుగా. దీంతో పగంచిక్కి కళ్ళమై పోయింది యాభయ్యోఏడు దాటిన ముదు సలి—ఏంపని చేయులదు ఒక్క విక్ష మెత్తిడం తప్ప! విక్ష యెత్తుకోవడం అనేది సిగ్గయిన విషయం అవమానకరం అని తనెప్పుడూ అనుకోలేదు.

* * *

ఏమైతేనేం 1940 ఆగస్టు 10 కొత్తిన ఆటంబాంబు జాపానపై పడడంతో యుదం ఆగిపోయింది అందరూ మిలిటరీ నుంచి ఇళ్ళకు వస్తారని అంతా అనుకుంటూంటే తను విన్నది యుద్ధం అయిపోయిన అన్నాళ్లకు కొడుకు మిలిటరీ నుంచి తిరిగివచ్చాడు మును పటికంటె రెండింతల యాడుమనిషి తను ఎంతో సంతోషించింది తనింక బాగుపడతా నని ఆశిలేకపోయినా, తనకొడుకు తన కళ్ళ ముందు వచ్చాడుగదా అనే తను సంతో షించింది వచ్చిన రెణ్ణెల్లకే ఉద్యోగం సంపాదించుకున్నాడు. ఉద్యోగంలో చేరి కష్టపట్టుంచి ఇంటిదగ్గర ఉండనేమే మూ కే కొడు. ఎప్పుడూ 'క్యాంపు' అంటూ ఎక్క డికో వెళ్ళి వస్తుంటాడు.

ఓరోజు తను తిరిగి పెళ్లిచేసుకోదలచు కొన్నానని చెప్పాడు తనకొడుకు తనతో. తనకప్పుడు మొదటి కోడలు—ఆమెకంటి

(10 వ పేజీ చూడుడు)



అన్ని భోజన సమయములందు
ఆరోగ్యాన్నిచ్చే పానీయము

కుటుంబంలోని ప్రతి ఒక్కరు తప్పకుండా "ఓవల్‌టిన్"ను ప్రేమిస్తారు. చురుకైన తల్లి ఈ ఆహార పానీయాన్ని తన కుటుంబానికంతకూ, రోజు వేళలందు తరచూగా సిద్ధపరిచేయడంలో తప్పక ఇస్తుంది.

"ఓవల్‌టిన్" ఉదయుక్తమైన ఆహారం పాలకణ ఆహారాలనుండి కొంత శక్తి బలాన్ని అధికంగా ఇస్తుంది నిద్రలు కొట్టగా, మంచంపై పెరిగేందుకు, రాత్రిళ్లు తర్కగా నిద్రపోయేటట్లు సహాయపడును

"ఓవల్‌టిన్" నందిన బార్లీమాల్ట్ శ్రేష్ఠమైన పిగడపాలు. ప్రత్యేకంగా తయారైన కోకో సహజమైన పాలపైప్పు పిటమినులతో కలిసి తరచూ పైన పారము

నిద్రలకు తుదకనుక పుష్టుండుకు అందరికీ ఒకటే.

'OVALTINE'
ఓవల్‌టిన్

ప్రపంచంలో పేరెన్నికగన్న ఆహార పానీయము
తప్పక వ్యాపిస్తుంది:
గ్రహామ్స్ ట్రేడింగ్ కంపెనీ [ఇండియా] లిమిటెడ్

OV 309

వీరు మెదడుతో పనిచేస్తారు

వీరు తలకు వాడుదురు

బాకుసుం

పి. కె. పెన్ & కం., లిమి.,

కోట్లకొలది జనుల బాధ నివారిణి

తలనొప్పు జ్వరము, పండ్లనొప్పు, వొళ్ళునొప్పి కీళ్ల నొప్పి మరియు వరములనొప్పినుండి శీఘ్రనివృత్తి

అనాసిన్

TRADE MARK REGISTERED

బిళ్లలు

వ్యాసము - 4

మద్రాస్ పౌరగ్రంథాలయ శాసనం

స్థానిక గ్రంథాలయ సంస్థలు

మద్రాసు రాష్ట్రంలో పౌర గ్రంథాలయాల స్థాపన నిర్వహణల నిమిత్తం, వివిధజిల్లాల లోనూ, మద్రాసు నగరంలోను స్థానిక గ్రంథాలయ సంస్థలను యేర్పాటుచేయాలని 1948 వ సంవత్సరంలో తీర్మానింపబడిన మద్రాసు పౌర గ్రంథాలయ శాసనంలో వుంది ఈ స్థానిక గ్రంథాలయ సంస్థల నిర్మాణ నిబంధన మద్రాసు నగరాని కొకవిధంగాను, జిల్లాల కొకవిధంగాను వున్నది

మద్రాసునగర గ్రంథాలయ సంస్థలో మద్రాసు కార్పొరేషను వారెన్నుకొనువారు ముగ్గురు, ప్రభుత్వంవారు నియమించేవారు ఎనిమిదిమంది, ప్రభుత్వంవారు నిర్ణయించే ఉద్యోగి యొకరు సభ్యులుగా వుంటారు ప్రభుత్వ నియమిత సభ్యులలో ప్రభుత్వం వారి ఆమోదం పొందిన నగరంలోని గ్రంథాలయాల కార్యకర్తలు ముగ్గురు, హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులు రేడా ప్రధానోపాధ్యాయినులు ఇద్దరు, కాలేజీ ప్రిన్సిపాలు ఒకరు, ఇతరు లిద్దరు వుంటారు

జిల్లా గ్రంథాలయ సంస్థలలో ఒక్కొక్కదానికి పదిమంది సభ్యులను గ్రంథాలయ డైరెక్టరు నియమిస్తారు వీరిలో ముగ్గురు ప్రభుత్వంవారి ఆమోదం పొందిన ఆయా జిల్లాలలోని గ్రంథాలయాల కార్యకర్తలు, అయిదుగురు హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినులు, కాలేజీల అధ్యక్షులుగా వుంటారు వీరికి తోడు ఒక్కొక్క జిల్లా బోర్డువారెన్నుకొను అధ్యక్షుడి యొకరు, కాంగ్రెసు ఒక్కరు చొప్పున జిల్లాలోని పంచాయతీబోరుల అధ్యక్షులు రెన్నుకొను ప్రతినిధులు, దినపత్రికప్రకారం ఎన్నుకోబడు మునిసిపాలిటీల ప్రతినిధులు ప్రభుత్వం నిర్ణయించే ఉద్యోగి యొకరు, జిల్లా గ్రంథాలయ సంస్థలో సభ్యులుగా వుంటారు

లక్షకు మించని జనాభాగల మునిసిపాలిటీలు ఒక సభ్యుని, లక్షకుపైబడి 3 లక్షలకు మించని జనాభాగల మునిసిపాలిటీలు ఇద్దరు సభ్యులను, 3 లక్షలకుపైబడ్డ జనాభాగల మునిసిపాలిటీలు ముగ్గురు సభ్యులను జిల్లా గ్రంథాలయసంస్థ కెన్నుకోవచ్చును.

మద్రాసు నగర గ్రంథాలయ సంస్థలోను, జిల్లా గ్రంథాలయ సంస్థలలోను ప్రభుత్వం వారు నిర్ణయించే ఉద్యోగులే ఆయాసంస్థలకు కార్యదర్శులుగా పనిచేస్తారు ఒక్కొక్క స్థానిక గ్రంథాలయ సంస్థయు తమ సభ్యులమంది అధ్యక్షులుగా ఒకరిని ఎన్నుకొంటుంది. ఈ స్థానిక గ్రంథాలయ సంస్థల సభ్యుల సభ్యత్వం వారి ఎన్నిక లేదా నియామకపు తేదీ నుండి మూడేండ్లవరకు అమలులో వుంటుంది మధ్యలో ఏర్పడే ఖాళీలలోవచ్చే సభ్యుల సభ్యత్వం ఖాళీ అయినవారి సభ్యత్వపు గడువుకాలంలో మాత్రమే వుంటుంది తమకుగల హోదా ననుసరించి సభ్యులుగా యేర్పడే వారి సభ్యత్వం ఆ హోదాతోపాటు తొలగిపోతుంది ప్రతి సభ్యుడు ఎన్నికద్వారాగాని, నియామకం ద్వారాగాని మరలమరల సభ్యుడు కావచ్చు

స్థానిక గ్రంథాలయ సంస్థల విధులు

ఈ స్థానిక గ్రంథాలయ సంస్థలు తమ సభ్యులలోనుండి ఏడుగురికి మించకుండా కార్యవర్గముల నేర్పాటుచేసి తమ అధికారములన, విధులను పూరించగాని, కొంతి పరకు గాని అట్టి కార్యవర్గముల కప్పగించవచ్చును ఈ సంస్థల శాసనప్పగించు విషయములను నిబంధించి నివేదికలు సమర్పించుటకుగాని, సలహా చెప్పుటకుగాని, అవసరమైనప్పుడు ఉపసంఘములను సమితిము నియమించవచ్చును

స్థానిక గ్రంథాలయసంస్థ శీఘ్రాటపు తూనే పీరైనంతి త్వరలో తమ ప్రాంతంలో గ్రంథాలయాలను స్థాపించి ప్రజలకు గ్రంథాలయసేవ నందజేసేటందుకు ప్రణాళికలను సిద్ధపరచి డైరెక్టరు వారిఆమోదాన్ని పొందవలసి వుంటుంది డైరెక్టరుగారి సవరణలు, చేర్పులలో అంగీకృతమైన ప్రణాళికలను అమలు పరచవలసి వుంటుంది

ప్రతిస్థానిక గ్రాంథాలయ సంస్థయు తమ ఆదాయ వ్యయముల లెక్కలను ప్రతియేటా అధికారులు కోరినప్పుడెల్లా లెక్కలను వారికి చూపవలెను.

ప్రభుత్వ సహాయానికి అర్హమైన గ్రంథాలయాలు కొనే పుస్తకాలకు వారికి తామెందే బాధ్యతకూడా యీ సంస్థలకు అప్పగించడమైనది

అధికారాలు

చట్టరీత్యా యేర్పడే పౌరగ్రంథాలయాలకు కావలసిన స్థలాలను, భవనాలను వీరు పాలు పగైరా సామగ్రిని యితర పరికరాలను సమకూర్చుటకును, పుస్తకాలతోను, పత్రికలతోను దేశపటాలతోను, శాస్త్రములకు కళలకు సంబంధించిన పరికరములను మ్యూజియంలాంటివి తరుచుకొన్నులు, సినిమా ఫిల్ములు మొదలగు వస్తువులతోను గ్రంథాలయాలను నిర్వహించుటకును నిబంధనలు నియమించుటకును స్థానిక గ్రంథాలయ సంస్థల కధికారముండును ప్రభుత్వం ఆయా సంస్థల కధికారముండును ప్రభుత్వం వారి అమోదంతో ఏదేని పౌర గ్రంథాలయాన్ని మూసి వేయుట లేదా ఎత్తివేయుట లేదా స్థలాన్ని మార్చుట, గ్రంథాలయ నిర్వహణకు సంబంధించిన ఏలాటి ధర్మములను గాని స్వీకరించుట, ఉపన్యాసాల ఏర్పాటు, వైజ్ఞానిక తరగతుల నిర్వహణము, కాలక్షేపాన్ని పెంపొందించుటకు చేయవలసిన యితర కార్యాలు చేయడానికి యీసంస్థలు సమర్థులు

ప్రజల గ్రంథాలయాలలో ప్రవేశించడానికి అవసరమైన నియమములను రుసుములను నిర్ణయించుట, గ్రంథాలయాల సమర్థవంతగా నిర్వహించుటకు వాటి ఆస్తుల సక్రమ నిర్వహణకు పూచీపడేలాగు చూచుట; గ్రంథాలయాల ఆస్తుల బీమా యేర్పాటు కొరకు విధానాలను

శ్రీ పాతూరి నాగభూషణం

రక్షణకు యేర్పాటులను సూచించుట, కొనవారికి, దీనిక్రింద యేర్పడు నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించేవారి పెన్షనైనా యే గ్రంథాలయం నుండి గాని తొలగించడానికి తమ ఉద్యోగులకు, సేవకులకు అధికారమిచ్చుట వగైరా యీ సంస్థల అధికారములలో అంతమైనవి. కాని ప్రత్యేకించి తమకు తోచిన రీతిని యీ పేరాలో సూచించిన విధుల నిర్వహణానికి గాను చేయబడిన నిబంధనలను మార్చడానికి గాని, రద్దుచేయడానికి గాని అవకాశమున్నది. అయితే యీ పని చేసేముందు స్థానిక గ్రంథాలయ సంస్థవారు తగువాదాన్ని చెప్పకోవడానికి ప్రభుత్వం అవకాశమివ్వాలి

అవసరమని తమకు తోచిన సందర్భాలలో స్థానిక గ్రంథాలయ సంస్థల రద్దుకు, పునర్నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవచ్చు కాని యీ పనులు చేసేముందు తాము తీసుకోదలచు తర్కములకు కారణాలను తెలిపి యీ సంస్థల జవాబులను తెప్పించి పరిశీలించవలెను

స్థానిక గ్రంథాలయ సంస్థల్ని తమకను ప్రాంతములలో గ్రంథాలయ పన్నును విధించాయి అక్కిపన్ను లేదా యింటిపన్నుపై పెన్నును విధించడమవుతుంది ఈ రేటును ప్రభుత్వం కోరినప్పైగాని, అమోదంతోగాని హెచ్చించడానికి వీలున్నది ఈ పెన్నుల వసూలుబాధ్యత మద్రాసులో కార్పొరేషనుకు జిల్లాలలో మునిసిపాలిటీలకు, పంచాయతీ బోర్డులకు, జిల్లాబోర్డులకు పెట్టినారు. దీని మూలంగా కూడ కొన్ని చిక్కులు కలుగవచ్చు గ్రంథాలయాల నిర్వహణంతో యితరవిధంగా సంబంధంలేని యీ స్థానిక సంస్థలు ఉత్సాహంతో యీ పనిని నిగ్రహంగా చేస్తాయని చెప్పలేము ఇంగువలన ఒక్కొక్కప్పుడు స్థానిక గ్రంథాలయ సంస్థలు బాధ్యతారహితంగా సంచరించడమూ, నిస్సహాయస్థితిలో పడిపోవడమూ సంభవిస్తుంది

పెన్నుల ద్వారా వసూలయ్యే మొత్తాలు, యీ మొత్తాలకు తగ్గకుండా ప్రభుత్వమిచ్చు నిధులు, దాతలనుండి వసూలయ్యే విరాళాలు, ధర్మాలు ప్రభుత్వం వారిచ్చే ప్రత్యేక విరాళాలు, ఆయా గ్రంథాలయ సంస్థలు వసూలు చేసే రుసుములు, జరిమానాదులు చేరి గ్రంథాలయ నిధిగ యేర్పడుతుంది ఈ నిధులను స్థానిక గ్రంథాలయ సంస్థలు తమకు సమీపంలోగల నగర్మెంటు ట్రెజరీలో నిల్వయుంచవలెను ప్రభుత్వంవారి అంగీకారంతో కారణాలను తెలిపి ప్రభుత్వానుమతిగల స్థానిక బ్యాంకులలో కరెంటు అకౌంటును పెట్టుకోవచ్చు

వెంటనే అవసరంలేని పైకాన్ని గవర్నమెంటు సేవింగ్స్ బ్యాంకులలోగాని, గవర్నమెంటు సెక్యూరిటీలలోగాని, వారు సమతించిన యితర సెక్యూరిటీలలోగాని పెట్టుబడి పెట్టవచ్చును దీనికిముందే ప్రభుత్వం అనుమతి పొందవలెను

పైన వివరించిన స్థానిక గ్రంథాలయ సంస్థల విధులు, అధికారాలు చూడడానికి చక్కగానే వున్నాయి కాని అసలు స్థానిక గ్రంథాలయ సంస్థల నిర్మాణంలోనే చాలా లోపం కనబడుతుంది. ప్రజాస్వామిక రాజ్యంలో పాలనేతరుల పద్ధతి జన పాలనా స్వాయత్తుల్ని విజ్ఞాన వ్యాప్తిని చిరకాలం నిలవి నిరంతరాయంగా కృషి సల్పుతున్న ప్రజా గ్రంథాలయాలకు వ్యాయంగా వుండవలసిన ప్రాతినిధ్యం లేకపోవడమూ, అడుగడుగ ప్రభుత్వమూ డైరెక్టరూ ప్రమేయం కలుగజేసుకోవడానికి కాలసిన్ని అవకాశాలు గ్రంథాలయ శాసనంద్వారాను, దీని ననుసరించి తయారైన నిబంధనల ద్వారానూ యేర్పడినవి వీనిలో గొప్ప మార్పులుంటే తప్ప యీ శాసనం ప్రజలకు పూర్తిగా ఉపయోగించడం పొసగదు ప్రజల గ్రంథాలయాలు నిర్వహణ కొక్కటి పన్నులిస్తూ, దీని సదుపయోగించుకొనడానికి మరల రుసుములు చెల్లించవలెననడం సబబుగాలేదు ఆధునిక గ్రంథాలయ ధర్మాని కీపద్ధతి పూర్తిగా విరుద్ధమైనది

స్థానిక స్వపరిపాలనకై మన కిదివరకే ప్రత్యేక సంస్థ లనులలో నుండెగా, తిరిగి గ్రంథాలయాల నిర్వహణకొరకు వేరే సంస్థల నేర్పాటు చేయడంవల్ల వ్యయకారణము అనవసర ప్రయాసము. ఇప్పటిలో గ్రంథాలయము విజ్ఞానికి దట్టము ప్రస్తుత రూపంలో సరిగా తోడుపడజాలదని గ్రంథాలయాల విషయంలో ప్రపంచ ప్రసిద్ధులైన డాక్టరు యస్ యస్ రంగనాథన్ వారు గట్టిగా చెప్పినారు పౌర గ్రంథాలయ సంస్థలకు కార్యదర్శులను ప్రభుత్వం నియమించడాన్ని వీరు విమర్శించినారు గ్రంథాలయాల విషయంలో అనుభవంలేని విద్యాశాఖ డైరెక్టరును గ్రంథాలయాల డైరెక్టరుగా నియమించినట్లే గ్రంథాలయానుభవంలేని ఉద్యోగులను మరికొన్ని నుండియైన తెచ్చి స్థానిక గ్రంథాలయ సంస్థలకు కార్యదర్శులుగా నియమించడం జరిగితే కలిగే నష్టాన్ని వీరు ఎత్తి చూపినారు

గ్రంథాలయోద్యమంలో మార్గ దర్శకులుగావున్న కేశాలన్ని యీయాన మాటన పాటిసున్నాయి కాని మన ప్రభుత్వానికి మాత్రం వీరి సలహాలు చెవికెక్కలేదు దీని ఫలితాన్ని గురించి విమర్శించ పనిలేదు.

వడ్డాది పల్లంరాజు

రాజుగారి కళ్లు ఒక్కసారి దాంతో రాజుగారి ఆశకు అంతులేకపోయింది. ఆ స్త్రీల నిద్దర్ని కొన్నివారాలపాటు బంగారం ఉత్పత్తిలో నియోగించాడు విశ్రాంతి ఇస్తే బంగారం ఉత్పత్తి ఎక్కడ తరుగుతుందో నన్న ఆశతో వారికి విశ్రాంతి, భోజనం మొదలైన సదుపాయాలు చెయ్యలేదు పాపం! వారు యంత్రాల్లా పనిచేస్తున్నారు భోజనం, విశ్రాంతి లేకుండా రాత్రింబవళ్లు చిక్కి శల్యాలై పోతున్నారు. రాజుగారి మీద వారిద్దరికీ బాగా కోపంవచ్చింది. రాజుగారు వారిని కాపలకాస్తూ కర్మవశాత్తూ నిద్రపోయేరు. స్త్రీలు బంగారం తయారీ మానేసి యుద్ధయోధుల్ని తయారు చెయ్యడం మొదలుపెట్టారు తిరుగలి మహత్త్వంవల్లం వేనకువేలు తయారయ్యారు. ఇటులు కొన్ని క్షణాల్లో మొహాలతో వెనక్కు మళ్లుతున్నారు తగుదునమ్మా యని ఇద్దరు స్త్రీలు తయారయ్యారానికి వారు "మట్టి మానుల్లా" ఉన్నారు వారు రాళ్లను త్రిప్పగల సమర్థులని రాజు నిశ్చయించాడు వారి ఆకారాలనుచూచి వాళ్లను రాళ్ళను తిప్పమన్నాడు. వారు గిట్టున తిప్పగలిగేరు. సంతోషానికి మేరలేదా రాజుకు. "బంగారాన్ని తయారుచేయండి" అన్నాడు రాజు, ఆజ్ఞాపూర్వకంగా మరుక్షణంలోనే బంగారం కుప్పలు కుప్పలుగా కురవడం ప్రారంభించింది దాన్ని చూడగానే "జగేలు" మన్నాయి

ఆ యిద్దరి స్త్రీల ఆజ్ఞ ప్రకారం భటులు రాజుగారిని చంపారు "తిరుగలి" రాళ్లను సముద్రంలో పారెయ్యడానికి ప్రయాణ మయ్యారాభటులు ఆ స్త్రీ ఆజ్ఞప్రకారం సముద్రంలోకి చేరుకున్నారిందరూ

సముద్రపుఒడ్డున ఒక పెద్ద ఓడ ప్రయాణానికి సిద్ధంగా ఉంది ఆ ఓడ యజమాని ఆ రాళ్లమహత్త్వం ఇదివరకే విన్నవాడు అవడంవల్ల ఆశాలోలుడై ఆ స్త్రీలను అజనయించి వారిని తన ఓడలో ప్రయాణానికి ఒప్పించాడు వారికి కావలసిన సమస్త సదుపాయాలు చేకూర్చేడు అనింతా స్త్రీలను ఉప్పు తయారు చెయ్యమన్నాడు ప్రార్థనా పూర్వకంగా (ఆ కాలంలో ఉప్పు దొరకడం బ్రహ్మ ప్రసాదమంతపని సముద్రం తియ్యగాఉండి ఉప్పు తయారీకి పనికాదేదికాదు అనీరు ఉప్పుతయారు చేస్తే ఆ ఉప్పుమ్మి కోటీశ్వరుడవు దామని ఆ నావికాధిపతి ఆశ) ఉప్పు ఉపారుగా తయారుచేయడం మొదలు పెట్టారు, నంతోషంగా. కొద్దినెలు పాలకే హిమాలయ పర్వతాల్లా ఉప్పుకొండలు తయారయ్యాయి నావికాధిపతి ఆనందానికి, ఆశకు అంతులేకపోయింది "ఇంకా హెచ్చుగా తయారుచేయండి" అని హెచ్చరించాడు నావికయజమాని ఆనందంతో లేనిపోని ఉత్సాహాన్ని మరింత తెచ్చుకొని పని కులాసాగా సాగిసున్నారు భూమ్యాకాశాలకు రోడ్డుపోస్తే సరిపోయేలాగ ఉప్పు తయారయింది. ఆ సహాయడా రంతున్న ఓడ నట్టనడిసముద్రాన్న మునిగిపోయింది ఉప్పుబరువుకు తట్టుకోలేక. "హాహాకారా" అంటూ ఆ ఓడలోనివారంతా చనిపోయారు అత్యద్భుతములైన ఆ తిరుగలి రాళ్లు ఆ సముద్రంలో దాక్కున్నాయి ఆ ఉప్పంతా సముద్రం నీటిలోకలిసి కరిగిపోయింది. అప్పటినుండి తియ్యగా ఉన్న సముద్రజలం "ఉప్పు కషాయం అయింది అప్పటినుండి సముద్రజలం ఉప్పుగా ఉంటూన్నదట

భారతి విమానశాఖ సర్వీసులవారి సైప్రస్‌నూర్లో యమ్ ఎస్ ఎస్ ఎల్ తంబరంలో విమానయాత్రికులకు వచ్చేవారు అనుదర్శనంలో వారచటి విమానదళాల పరిశీలిస్తున్న దృశ్యం

మారని జీవితం

(శీ-వడేకి తరువాయి)

ముంగు తన అత్తగారు జ్ఞాపకం వచ్చారు పోతూపోతూ అత్తగారు చెప్పిన 'జాగ్రత్త' అన్నమాటలు, కోడలు చెప్పినట్లుమరోకోడల్ని చూస్తావులే' అన్నమాటలు చెవుల్లో గింగురుమన్నట్లు అయింది తనకు,

తను ఓపారి క్యాంపుకు వెళ్లినపుడు కన్నడ దేశంలో ఓ ఇంట్లో దిగానని, ఆ ఇంటాయన తన పెద్దకూతుర్ని తనకు ఇస్తానని వాగ్దానం చేశానని, తన కొడుకు తనతో చెప్పాడు ఓరోజు వారం రోజులకు తనే స్వయంగా వెళ్ళి ముహూర్తం పెట్టించుకు వచ్చాడు. మూడు రోజుల్లోపల పెళ్లై, పెండ్లాన్ని ఇంటికి పిలుచుకు వచ్చాడు.

కొత్త కోడలు కాపురం ప్రారంభమైంది తిరిగి వారి రోజులు జ్ఞాపకం వచ్చాయి తనకు తన కోడలుగా కాపురం చేసినప్పుడు ఎలా మెలిగిందో, తన కొత్తకోడలు కూడ అలాగే మెలుగుతుందని అనుకోడంలో తను పొరబాటుపడింది కొడుకు ఇంటిపట్టున ఉండడమే అరుదైంది కోడలి వ్యాపారం తన కేమీ పట్టలేదు ఒక్కొక్కప్పుడు తిన్నగదిస్తూ కూడ వచ్చింది కోడలు

ఓ రోజు తను అన్నం తండు తూండి చెయిజారి రాతిగిన్నె క్రిందపడి, పగిలిపోయింది దాంతో కోడలు మొదులు లెటెంది రామాయణం తన్ను నానా తిట్లు తిట్టింది తను కోడలుగా ఉండేప్పుడు అత్తగారితో ఎల్లాంటి తిట్లు తినిందో, సరిగా ఇప్పుడు అలాంటి తిట్లే తిరిగివస్తోంది తన తన కోడలి దగ్గర్నుంచి తను మునిగిపోయింది కాళ్లు చేతులు వణకటం ప్రారంభించాయి ఆ గొడవ సరిగా తిన్న ఇంటివంచి వళ్ళ గొట్టేవరకూ వచ్చింది ఆ నాడు తను కోడలుగా అత్తగారి ఇంటినుంచి వెళిపోయింది ఈనాడు తను అత్తగా తన కొడుకు ఇంటి పెత్తనదారుడుగా ఉన్నకోజు, ఇంటినుంచి వెళిపోతూంది ఆ సమయంలో ఆ రోజు ధర్మ శేకపోతే, ఈ నాడు కొడుకు ఇంట్లో లేదు తనకు భేధ మేమీ కన్పించలేదు

మానవ ప్రపంచంలో నిరసంపదలు, కష్టజీవులు—ఇవి ఏవీ శాశ్వతంకావు తాము తమ కున్నదల్లా శాశ్వతమని భావించి ఎందరో తమలోకాన్ని విడిచారు స్వార్థులై, నీచంగా ప్రవర్తిస్తూ, ఇతరులమీద అతి నిరంకుశత్వంగా ఇతరులను పాలిస్తూగా తన అత్తగారు అట్లానే ప్రవర్తించింది చివరకి తన పోయేప్పుడు తెలుసుకుంది ప్రపంచం అశాశ్వతమని అనుభవ పూర్వకంగా. మరి తన కోడలు దనిపోయిం తిరువాతకూడా తెలుసుకుంటుందో లేదో! అని సందేహం వచ్చింది తనకు తన కొత్తకోడలుకంటె ఆపాత 'అత్తగారే' నయమనిపించింది తనకు కొడుకు భార్యను కాదని వచ్చేవాడుకాదు పెళ్ళయేంతవరకూ తల్లి తల్లే పెళ్ళయాక తల్లి గుమస్తాయింది పెళ్లాం ప్రియమైనదౌతుంది

తను ఇలు విడుచుకు తప్పిందికాదు ఆఖరుకు ఆ వేళ ఆదివారం ప్రొద్దుట్నించి ఏమీ దొరకలా ఆకలి దహించుకు పోతూంది మధ్యాహ్నం కావచ్చింది కోలెందుకు పోతూంది నీళ్ళు చేవాళు కూడలేదు ఆ సత్రంలో కండ్లు తెల్లబారిపోయాయి. 'యెందుకు ఇక్కడున్నా పో' అన్నమాట గుండెమునిందె చెల్లల్లో స్పృహతప్పింది క్రింద పడిపోయింది తిరిగి కండ్లు తెరిచిచూస్తే తను విస్తరి ముందు కూర్చుంది

విస్తట్లో అన్నం పెట్టింది కోడలు తాను తినాలని ఇంతవరకూ అనుకోలేదు. ఆ అన్నం వైపు దృష్టి మరల్చగానే తన్ను తాను మరచిపోయింది ఎన్నాళ్ళయింది తను అలాంటి అన్నం తిని! మిట్టమధ్యాహ్నంపూట, పట్టెడి ఇంట్లో కన్నకొడుకు పెత్తనదారుడుగా వున్న కోజుకే, తనే 'గృహాధికారిణి' అని సగర్వంగా, చూపుల్లోనే, అతి భయానకత్వాన్ని, ప్రకోపింపజేసే తన కోడలు కళ్లు ఉరుముతూ చూస్తున్న సమయాన—పసిందిరాని ఆవేదన అశ్రువుల రూపంలో బయటపడుతున్నాయ్ తన కళ్ళనుంచి. యెంతచిక్కబట్టినా, బాటంలేదే ఒయటికి ప్రవాహంలా త్రోసుకొచ్చి, తొటుకులు తొటుకులుగా పడుతున్నాయ్ 'ఆ, అదేమిటని ప్రశ్నించేట్టు, మొహమంతా ఎర్రబడి, యెక్కడిదేని పశుత్వాన్ని, 'సరుకుతా'వనే శబ్దాన్ని ప్రస్ఫుటింపజేసే, కోడలి అవేశం తన ఒంటినంతా 'గడగడ'మని వణికిస్తూంది తన కెందుకో జాలిదయ్యం మూడు ఇరవైల నిండిన ముదుసలికి. ?

For writing Comfort
PENS SALES & SERVICE
GEM & CO.,
PEN SPECIALISTS
326 — 326 CHINA BAZAAR MADRAS

మధురవార్త

తియ్యటి పిప్పరమెంట్లు, అతితియ్యటి పంచదారబిళ్ళలు శ్రేష్టమైన చాకలేట్లు, సరసమైన ధరలకు అందజేయువారు:

ఎం. ఏ. పి. యిండస్ట్రీస్,

(షియాలి కన్‌ఫెక్షనరీ యజమానులు)

863/864, నిరుగ తియూరు హై రోడ్డు,

తండియార్ పేట - మద్రాసు 21

తంతి: మూపెంస్ టెలిఫోన్: 2788

అద్భుత వ్యక్తి

జ్యోతిషసామ్రాట్ పండిత శ్రీ మేకచంద్ర భటాచార్య జ్యోతిషార్ణవ ఎం ఆర్ ఎ ఎస్ (లండన్) అంతర్జాతీయ విఖ్యాతిగాంచినవారు. కాశీలో వారాణసి పండిత మహాసభకు అధ్యక్షులు కర్తాలోని ఆల్ ఇండియా అస్ట్రలాజికల్ అండ్ అస్ట్రనామికల్ సొసైటికి అధ్యక్షుడు భారతదేశములోనేగాక ప్రపంచమంతటి (అదనగా ఇంగ్లండు, అమెరికా, ఆఫ్రికా ఆస్ట్రేలియా, చైనా, జపాన్ మలయా జావా, సింగపూరు వగైరా) అసమాన ఖ్యాతిగాంచిరి

రాజజ్యోతిషం.

కోరకుండగనే వీరి గొప్ప అతిమానుషశక్తుల నంగీకరించుచు, ప్రపంచపు మూడుమూలలనుండి సుప్రసిద్ధ వ్యక్తులు యోగ్యతాపత్రికల పంపి యుండిరి

ఈ మహా జ్యోతిష్కుడు, హస్తసాముద్రికుడు శాంతికుడు ఒకసారి చూసి మాడటంతోనే ఎవరి భూతభవిష్యద్వర్తమానముల సైనము తెల్పగలడు డాక్టర్లు, కవిరాజులు నిరాశజెందినజబ్బులను తన యోగ, మంత్రశక్తులచే క్షయము చేయగలడు. క్లిష్టమైన దానాలలో ప్రజలకు సహాయపడగలడు అపాయములనుండి రక్షణ, వంధ్యాత్వ నివారణ, కుటుంబ అసౌఖ్యములనుండి జనులకు విముక్తి కలిగింపగలడు.

అన్ని ఆశలూ కోల్పోయిన వ్యక్తులు పండిట్జియొక్క శిష్యులను కరీంనగరులయిన వినికోరకుండుచున్నారు.

అద్భుత తాయెత్తులు (గ్యారంటీ)

ఖచ్చితమైన పనిచేయు నిశ్చయ అద్భుత శాస్త్రము.

ధనధాన్యసంపదలు, లేక రోత్పత్తులైన్ధ్ర తాయత్తు - దీనిని ధరించినవారు కొద్ది శ్రమతో అధిక ధనాన్ని ఆర్జించగలరు లక్ష్మీదేవి వారిఇంట్లో చిరస్థాయిగావుండి, పుత్రసంతానం అపారవంతం, దీర్ఘాయువు ప్రేమప్రతిష్ఠలుచేకూర్చును దరిద్రదుష్టికూడ(తంత్రములో వ్రాసియున్నప్రకారం) రాజపదవి దనవంతుని చేయును వెల రు 7 10 0 ప్రత్యేకపుది. శీఘ్రప్రయోజనాన్ని కల్గించగల ప్రాణంగందిన రు29 11 0 అత్యధికప్రయోజనంగల సూపర్ స్పెషల్ రు 129 11 0

బగళాముఖి కవచము - ఇది మీ శత్రువులను జయించుటకు కోర్టునకు ఈకవచ ప్రభావంవల్ల దీనిని ధరించినవారు ఉద్యోగంలో అభివృద్ధి అధికారుల ప్రావీణ్యము పొందగలరు. సివిల్ క్రిమినల్ వ్యాజ్యములలో గెలుపుకూర్చును పాటలేనిది ఇది అన్ని ప్రమాదములకు అపాయములకు రక్షణము వెల రు 9 8 0 ప్రత్యేకపుది శీఘ్రప్రయోజనాన్నికలిగించేది రు34-2 0 (భోపాల్ కేసును గెలిచిన భోపాల్‌మహల్ దీనిని ధరించెను) అధిక ప్రయోజనంగల సూపర్ స్పెషల్ రు 184 4 0

మోహిని కవచం - శత్రువులను మిత్రులుగాను మిత్రులను అతి మిత్రులుగాను చేయును వెల రు 11 8 0 ప్రత్యేకపుది. సత్వర ప్రయోజనకారి రు 84 2 0 అత్యధిక ప్రయోజనం గల సూపర్ స్పెషల్ రు 387-14 0

నృసింహ కవచం - ఈ కవచము ధరించినయెడల శ్రీం వంధ్యాత్వముపోవును శ్రీం జబ్బులు కుదురును పొత్తికడుపులో గడ్డ కట్టుకున్న రక్తము పడును బహిష్టు నక్రమమగును. దయ్యములనుండి భూతములనుండి రక్షించును వెల రు 7 5-0 శీఘ్ర ఫలితము గూర్చు స్పెషల్ రు 13 9 0 సూపర్ స్పెషల్ రు 88 9-0

సరస్వతి కవచం:- పరీక్షలో తరచు తప్పి, జ్ఞాపకశక్తిలేక విద్యలై తిరుగుడిపేవారు దీనిని ధరించారి ధర రు 9 9 0 స్పెషల్ రు 88 9 0 జీవిత పర్యంతమూ మంచి ఫలితాలు ఇచ్చేసూపర్ రు 427 13 0

యోగ్యతాపత్రములతో వివరములు గల జాబ్లాగు కోరినవారికి ఉచితముగా పంపబడును

ఇపుడే వెలువడినది! ఇపుడే వెలువడినది!!

ఇంగ్లీషులో అద్భుతమైన జ్యోతిష గ్రంథము

'MYSTERY OF THE MONTH YOU ARE BORN'

జ్యోతిష్క సామాన్య లక్షణ — విశేషంగా దీనిని విషయములు కలవు — ఆరోగ్యం అదృష్టం ఆయుష్యాంశము తత్వము మానవారీగా సంయోగ జీవితమంతా తాను చేయుపనులు భార్య మిత్రులు, వృత్తి, ప్రతివారు తెలిసికొనవలసిన అనేక ఇతర విషయములతోకలవు. పరిశీలించేటప్పుడు జాగ్రతగా సుందరమైన గ్రంథరాజము వీదలకు పంపిన్నులకుగూడ మంచిధర ఒకటి త్వరపడండి ఒకటి రు 3 8 0 మాత్రమే పోస్టేజి అదనము అడ్వాన్సుతో ఆర్డరు పంపవలెను

ఆల్ ఇండియా అస్ట్రలాజికల్ అండ్ అస్ట్రనామికల్ సొసైటి.

(రిజిస్టర్డు) (స్థాపితము 1907 A D.)

(దూరప్రాచ్యంలోనూ భారతదేశంలోనూ సమగ్రమైన, పురాతన - స్ట్రాలజికల్ సొసైటీ

హెడ్డాఫీసు: 105 (A) గ్రే స్ట్రీట్, 'బసర్ నివాస్' కలకత్తా 5 సంప్రదించు వేళలు ఉదయం 8-30 మొదలు 11 వరకు ఫోను బి బి 8685, బ్రాంచి ఆఫీసు 47 ధర్మతుల్లాస్ట్రీట్ (బిల్లింగ్టన్ స్క్వేర్ జంక్షన్) కలకత్తా 13 ఫోను Central 4065. సంప్రదించు వేళలు: సాయంత్రం 5 మొదలు రా 7 గం రకు

అండర్ ఆఫీసు:- మిస్టర్ ఎం. ఎ. కర్టిస్ 7-A, బస్తీ, కరాచీ, పాకిస్థాన్, అండియా.

ఎజెంట్ కార్ అండ్ కంపెనీ 2, తంబుచెట్టి వీధి, మద్రాసు 1.